TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 90 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.25.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# బాధితులకు అండగా ఉంటాం

జోగులాంబ గద్వాల :అమృత్ తెలంగాణ: కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో మృతిచెందిన, గాయపడిన వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయం అందిస్తున్నట్టు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం.సంతోష్ తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని చెప్పారు. శుక్రవారం ఉదయం జోగులాంబ గద్వాల జిల్లా అధికారులు, ఎస్పీ శ్రీనివాసరావు, కలెక్టర్‌తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతిచెందారని, పదిమంది గాయాలతో బయటపడ్డారని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు. మృతులకు సంబంధించి రూ. 5లక్షలు, గాయపడిన వారికి రూ. 2లక్షల చొప్పున సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని తెలిపారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రయివేట్ బస్సుల యాజమాన్యాలు సుశిక్షకులైన డ్రైవర్లను నియమించుకునేలా, రవాణా శాఖ నియమ నిబంధనలను పాటించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

19 మంది మృతి : కలెక్టర్

హైదరాబాద్ నుంచి బెంగళూరు బయలుదేరిన కావేరి ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులో మొత్తం 41 మంది ప్రయాణికులతోపాటు డ్రైవర్, క్లీనర్ ఉన్నట్టు తెలిసిందని కలెక్టర్ వివరించారు. ఈ ఘటనలో 19 మంది ప్రయాణికులు మృతిచెందినట్టు ప్రాథమికంగా తెలిసిందన్నారు. మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారన్నారు. గాయపడిన వారికి కర్నూలు ప్రభుత్వాస్పత్రితో పాటు పలు ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారని తెలిపారు. పోస్టుమార్టం నివేదికను బట్టి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. కర్నూలు జిల్లా అధికార యంత్రాంగానికి జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్, అధికార యంత్రాంగం పూర్తి సహాయ, సహకారాలు అందించడమే కాక బాధిత కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించేందుకు గద్వాలలోని కలెక్టరేట్, పోలీసు కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్, హెల్ప్‌డెస్క్ ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచామన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్: 9502271122, జోగులాంబ గద్వాల జిల్లా హెల్ప్ డెస్క్ నంబర్స్: 9100901599, 9100901598.



పోలీస్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెంబర్ : 8712661828, కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంట్రోల్ రూమ్ నెంబర్ : 9100901604. ఈ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. మంత్రి వెంట తెలంగాణ జెన్కో సీఎండీ హరీష్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, డీఎస్పీ మొగిలయ్య, ఆర్డీవో అలివేలు, ఉండవెల్లి ఎమ్మార్వో ప్రభాకర్ తదితరులున్నారు.

మృతుల వివరాలు..

బస్సు ప్రమాదంలో మృతుల వివరాలు : జె.ఫిలోమిన్ బేబీ (64), కిషోర్ (64), ప్రశాంత్ (32), ఆర్గా బందోపధ్యాయ (23), యువన్ శంకర్ రాజా (22), మేఘనాథ్ (25), ధాత్రి (27), అమత్ కుమార్ (18), చందన మంగ (23), అనూష (22), గిరి రావు (48), కేనుగు దీపక్ కుమార్ (24), జి.రమేష్, జి.అనూష, మనిత, కేశనాథ్, సంధ్యారాణి, కర్రీ శ్రీనివాస రెడ్డి, పంచాల శివశంకర్ (ద్విచక్ర వాహనదారుడు) ఉన్నారు.

గాయపడిన ప్రయాణికుల వివరాలు

ప్రమాదంలో గాయపడిన వారిలో మన్నెంపల్లి సత్యనారాయణ(27)తండ్రి ఎం.రవి, (సత్తుపల్లి, ఖమ్మం జిల్లా) బడంత్ర జయసూర్య(24), తండ్రి సుబ్బారాయుడు, మియాపూర్, హైదరాబాద్, అండోజ్ నవీన్‌కుమార్(26), తండ్రి కృష్ణాచారి, హయత్‌నగర్, హైదరాబాద్, సరస్వతి హారిక(30), తండ్రి రంగరాజు, బెంగళూరు, 5.నెలకుర్తి రమేష్ (36), దత్తలూరు మండలం, నెల్లూరు జిల్లా, శ్రీలక్ష్మి (నెలకుర్తి రమేష్ భార్య), జస్విత(8), అభీరా (1.8 సంవత్సరాలు), కపర్ అశోక్ (27), తెలంగాణ, ముసలూరి శ్రీహర్ష (25), నెల్లూరు జిల్లా, పునుపట్టి కీర్తి (28), ఎస్ఆర్.నగర్, హైదరాబాద్ , వేణుగోపాల్ రెడ్డి(24), తెలంగాణ, ఎంజి.రామరెడ్డి, తూర్పు గోదావరి జిల్లా, ఘంటసాల సుబ్రమణ్యం, కాకినాడ, అశ్విన్ రెడ్డి, ఆకాశ్ , జయంత్ కుశ్వాల్, మధ్యప్రదేశ్, పంకజ్ ప్రజాపతి, గుణ సాయి, తూర్పు గోదావరి జిల్లా, శివా (గణేష్ కొడుకు) బెంగళూరు, గ్లోరియా ఎల్సా సామ్, బెంగళూరు, చారిత్ (21), బెంగళూరు, మొహమ్మద్ ఖిజర్ (51), బెంగళూరు, తరుణ్ ఉన్నారు.

## ప్రభుత్వ స్థలాలు కాపాడాలి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో నిర్మాణంలో ఉన్న జీహెచ్ఎంసీ పార్కు పనులను శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. పలు వివాహ, శుభకార్యాలకు వెళ్లి తిరిగి వెళ్లే క్రమంలో పార్కు వద్ద ఆగారు. లోపలికి వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న కూలీలను అప్యాయంగా పలుకరించారు. చెత్తా చెదారంతో నిండి ఉన్న ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాకుండా పార్కు నిర్మాణం చేయాలని గతంలో జీహెచ్ఎంసీ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయం విదితమే.

## అఘాయిత్యం, పోలీసుల లైంగిక వేధింపులే కారణం!




ముంబయి : అమృత్ తెలంగాణ: ఇద్దరు పోలీసు అధికారుల లైంగిక, మానసిక వేధింపుల కారణంగా మహారాష్ట్రలో ఒక వైద్యురాలు ఆత్మహత్యకు పాల్పడ్డారు. తప్పుడు మెడికల్ రిపోర్టులు ఇవ్వాలని, బూటకపు ఫిట్‌నెస్ రిపోర్టులు ఇవ్వాలంటూ ఇద్దరు పోలీసు అధికారులు తనను నెలల తరబడి శారీరకంగా, మానసికంగా వేధించారని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె తన ఎడమ అరచేతిపై రాసిన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. సతారా జిల్లాలోని హోటల్ గదిలో గురువారం రాత్రి ఆమె ఉరి వేసుకుని మరణించారని ఉన్నతాధికారులు తెలిపారు. బీడ్ జిల్లాకు చెందిన బాధిత వైద్యురాలు ఫల్తాన్ తహసీల్ ప్రభుత్వాస్పత్రిలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత ఐదు నెలలుగా సతారా సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ బదానే తనపై పలుమార్లు అత్యాచారం చేసి లైంగికంగా వేధించాడని ఆమె ఆ నోట్‌లో పేర్కొన్నారు. అలాగే ప్రశాంత్ బంకర్ అనే మరో పోలీసు అధికారి తనను మానసికంగా చాలా వేధింపులకు గురి చేశారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం పంపామని ఉన్నతాధికారులు తెలిపారు. నిందితులు పరారీలో వున్నారని తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర హోం శాఖను కూడా నిర్వహిస్తున్న ఫడ్నవీస్ విషయం తెలిసిన వెంటనే సతారా ఎస్‌పితో మాట్లాడారు. ఆ ఇద్దరు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రూపాలీ డిమాండ్ చేశారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను మోహరించామని, వారిని వదిలేది లేదని స్పష్టం చేశారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో 58 మంది




అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. శుక్రవారం ఆయన వివరాలు వెల్లడించారు. మొత్తం 211 మంది అభ్యర్థు లు నామినేషన్లు దాఖలు చేయగా.. వాటిలో 81 ఆమోదం పొందాయి. అనంతరం 23 మంది అభ్యర్థులు నామినేషన్లను ఉప సంహరించుకో వడంతో చివరికి 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులూ ఉన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇంత మంది పోటీ చేయడం ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018లో 18 మంది, 2023లో 19 మంది పోటీ పడ్డారు.

తుది ఓటర్ల జాబితా విడుదల

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి. కర్ణన్ తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత 2,383 మంది కొత్త ఓటర్లు చేరారని వివరించారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు, రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 139 లోకేషన్లలో 407 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

గత ఎన్నికలతో పోల్చితే నియోజకవర్గంలో ఈసారి 1.61 శాతం ఓటర్లు పెరిగారని చెప్పారు. అదేవిధంగా, 80 ఏండ్లకు పైబడిన ఓటర్లు 6,052 మంది (పురుషులు 3,280, మహిళలు 2,772)గా ఉన్నారు. 18-19 ఏండ్ల వయస్సు ఓటర్లు 6,106 మందిగా నమోదయ్యారు.

మొత్తం వికలాంగ ఓటర్లు 1,891 మంది ఉన్నారు. వీరిలో చూపులేని వారు 519 మంది,

శారీరక వైకల్యం ఉన్న వారు 667 మంది, వినికిడి లోపం ఉన్న వారు 311 మంది, ఇతర వైకల్యాలు కలిగిన వారు 722 మంది ఉన్నారు. ఎన్నారై ఓటర్లు 95 మంది ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## మద్యం షాపుల అప్లికేషన్ల గడువు ఎలా పెంచారు : హైకోర్టు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: మద్యం షాపుల ఎంపిక కోసం అప్లికేషన్ల సమర్పణ గడువును ఈ నెల 18వ తేదీగా నిర్ణయించాక దానిని ఈ నెల 23వ తేదీకి ఎలా మార్పు చేశారో చెప్పాలని రాష్ట్రాన్ని హైకోర్టు ఆదేశించింది. దుకాణాల కేటాయింపు నిమిత్తం దరఖాస్తుల సమర్పణ గడువు పొడిగింపునకు ఉన్న చట్ట నిబంధనలు ఏమిటో చెప్పాలని ప్రశ్నించింది. ప్రభుత్వ వివరణను బట్టి గడువు పెంపుపై స్టే ఇవ్వడమా? ఈనెల 18వరకు వచ్చిన దరఖాస్తుల ఆధారంగా షాపుల కేటాయింపు చేయాలా? అనే దానిపై ఆదేశాలిస్తామని తెలిపింది. విచారణను శనివారానికి వాయిదా వేసింది. మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 18 నుంచి 23వరకు పొడిగింపునకు ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను హైదరాబాదీ వెంకటేశ్వర్‌రావు ఇతరులు వేసిన పిటిషన్లను జస్టిస్ తుకారాంజీ శుక్రవారం విచారించారు. నోటిఫికేషన్ రూల్స్‌ను మార్పు చేసే అధికారంప్రభుత్వానికి లేదని పిటిషనర్ లాయర్‌వాదించారు. ఇదేవిధంగా ఏపీలో చేస్తే అక్కడి హైకోర్టు అడ్డుకుందని చెప్పారు. కొన్ని జిల్లాల నుంచిగడువు పెంచాలనే ప్రతిపాదనవస్తే చట్టవ్యతిరేకంగాఉన్నతాధికారులు గడువు పెంచారని చెప్పారు.

## జాగృతి జనం బాటకు నేడే శ్రీకారం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ జాగృతి జనంబాట కార్యక్రమం శనివారం ప్రారంభం కానున్నది. ఆ యాత్ర ద్వారా జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత నాలుగు నెలల పాటు ప్రజల్లోనే ఉండనున్నారు. శనివారం హైదరాబాద్‌లోని గన్‌పార్కు వద్దనున్న తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి ఆమె యాత్రను ప్రారంభించనున్నారు. ఆమె తన సొంత జిల్లా అయిన నిజామాబాద్ నుంచి యాత్రను షురూ చేయనున్నారు. తెలంగాణ ప్రాంతంలో సామాజిక అంశాల అధ్యయన యాత్రగా ఈ పర్యటన సాగనున్నది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన తర్వాత ఆమె కొత్త పార్టీ పెడతారని చాలా మంది భావించారు. కానీ, కవిత మాత్రం తెలంగాణ ప్రజల మనసులో ఏముందో తెలుసుకునే కార్యక్రమం చేపట్టారు. ప్రజలే గురువులని భావిస్తున్న ఆమె ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నాకే రాజకీయంగా ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. అందుకే కవిత 'జనం బాట' పట్టనున్నారు. ఒకరిద్దరితో ఒకటి రెండు రోజులు మాట్లాడితే తెలంగాణ ఏం కోరుకుంటుందో తెలియదు. అన్ని వర్గాలను కలిసినప్పుడే దానిపై స్పష్టత వస్తుంది. అందుకే రైతులు, మహిళలు, కార్మికులు, యువత, మేధావులు, కుల సంఘాలు, జర్నలిస్టులు, ఉద్యమకారులు, అమర వీరుల కుటుంబాలను జనంబాట ద్వారా కలువనున్నారు. వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించ నున్నారు. అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు అందివచ్చినప్పుడే ఆయా వర్గాలు బాగుపడతాయని ఆమె గట్టిగా నమ్ముతున్నారు. తన నాలుగు నెలల 'జనం బాట' కార్యక్రమంలో తెలంగాణ ప్రజలు ఏం కోరుకుంటున్నారన్నదే తెలుసుకోవాలని భావిస్తున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఎలాంటి కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలన్నది కూడా ఈ కార్యక్రమం ద్వారా ఆమె సిద్ధం చేయనున్నారు. మొత్తం నాలుగు నెలల పాటు తెలంగాణను సమగ్ర అధ్యయనం చేసిన తర్వాత దానికి అనుగుణంగా కవిత కార్యాచరణ తీసుకోనున్నారు. ప్రజలు కోరుకుంటే రాజకీయపార్టీ పెట్టేందుకు తాను సిద్ధమేనని కవిత ఇది వరకే ప్రకటించిన విషయం విదితమే.

# మద్దతు ధరకు రైతులు నాణ్యమైన పత్తి తీసుకురావాలి: జిల్లా కలెక్టర్ రాజార్షి షా.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రైతులు, అధికారులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా రైతులకు క్వింటాకు రూ. 8,110 కనీస మద్దతు ధరను నిర్ధారించిందని, కాగా ప్రైవేట్ మార్కెట్ ధర సుమారు రూ. 6,500గా ఉన్నదని తెలిపారు.

జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ వివరించారు. రైతులు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

ఇప్పటికే రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సూచనలను సేకరించినట్లు తెలిపారు. రైతుల మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసి, ముందస్తుగా స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు వివరించారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 4,31,042 ఎకరాలు కాగా ఉత్పత్తి 33,46,926 మెట్రిక్ టన్నులుగా ఉందని వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో 33 జిన్నింగ్ మిల్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడిందని, రైతులు ఏవైనా సందేహాలు, సమస్యల కోసం దానిని సంప్రదించవచ్చని సూచించారు. అలాగే త్వరలోనే సోయా, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, సీసీఐ బ్రాంచ్ మేనేజర్ పునీత్ రాటి, సెంటర్ ఇన్‌చార్జ్ ఎ. శరత్, చంద్రశేఖర్ రెడ్డి, ఏవో శక్తి పాత్రో, ఏఎం మార్కెటింగ్ (సీసీఐ) పూజ, దినేష్ బిస్త్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యా విధానం అధ్యయానికి దరఖాస్తులు చేసుకున్న ఉపాధ్యాయులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు జిల్లాలోని ఉపాధ్యాయులను విదేశీ విద్యా విధానాలు పరిశీలించేందుకు ఆసక్తి గల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఉపాధ్యాయుల ఎంపిక కొరకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం రాత్రి తన చాంబర్ లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యా విధానాన్ని అధ్యయనం చేసి, జిల్లాలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ ఇంటర్వ్యూలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో భోజన్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేయాలి.....

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కొమ్ము ప్రవీణ్ రాజ్......**
**గడపగడపకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత టీఆర్పి కార్యకర్తలదే.......**

నిర్మల్ జిల్లా అక్టోబర్ 24 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవోస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిర్మల్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతం చేయడానికి కార్యకర్తలు ముందుండాలని కొమ్ము ప్రవీణ్ కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడం కార్యకర్తలకు ప్రజలకు పార్టీపై నమ్మకం పెంచడం ద్వారా పార్టీని బలోపేతం చేయవచ్చు పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేయడం, నాయకులను, కార్యకర్తలను ప్రజల వద్దకు పంపడం వంటివి కార్యక్రమాలు చేయాలని సామాజిక సోషల్ మీడియాను ఉపయోగించి పార్టీ సిద్ధాంతాలను, విజయాలను ప్రజలకు చేరవేయాలి అని తెలిపారు ఎన్నికల కోసం, పార్టీ విస్తరణ కోసం వ్యూహాలను సిద్ధం చేసుకోవాలి సూచించారు.పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా వర్గ పోరాటాలను, ప్రజా పోరాటాలను బలోపేతం చేయాలనీ కార్యకర్తలకు తెలిపారు ఈ కార్యక్రమంలో సగం మోహన్ దాస్, గైని సాయి మోహన్, గణేష్ తోర్తి , పల్లికొండ నరసింహులు, సుతారి శంకర్, జనతా నరసయ్య, మల్లేశ్వర్



తెలంగాణ రాజ్య అధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కొమ్ము ప్రవీణ్ రాజ్ మాట్లాడుతున్న దృశ్యం

# దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: శుక్రవారం ఆయన ఆదిలాబాద్ పట్టణ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ నుండి ధృవీకరణ పత్రాల జారీ వరకు జరుగుతున్న విధానాన్ని సమీక్షించారు. ప్రజలు సమయానుసారంగా సేవలు పొందేలా తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణ పత్రాల దరఖాస్తులను ఆలస్యం చేయకుండా ప్రాధాన్యతతో పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, నిజనిర్ధారణ అనంతరం ధృవపత్రాలను తక్షణమే జారీ చేయాలని ఆదేశించారు. అలాగే భూభారతి దరఖాస్తుల నిర్వహణలో ఖచ్చితత్వం పాటించాల్సిందిగా, ఇన్‌వర్డ్, అవుట్‌వర్డ్ రిజిస్టర్లను ప్రతిరోజూ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యాలయంలో సమాయపాలన పాటిస్తూ, పారదర్శకతతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ



పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 24 మెట్ పల్లి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మెట్ పల్లి మండలానికి చెందిన 32,03,712 రూపాయల విలువైన 32 కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ,బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



పాల్గొన్న అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, అమృత్ 2.%వా% పథకం కింద భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భైంసా మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని అన్నారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. వివిధ జిల్లా శాఖ అధికారులు 15 రోజుల లోపు సంబంధిత డాటా మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జి.ఐ.ఎస్ హబ్ డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డిటిసిపివో వరంగల్ ఆర్డీ జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో పోలీస్ అమర వీరులు స్మరనార్థం రక్తదాన శిబిరం



కోరుట్ల అమృత్ తెలంగాణ అక్టోబర్ 24 పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా, శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్లో సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 నుంచి 70 మంది రక్తదానం చేశారు. వారికి పండ్లు, జ్యూస్, ఓఆర్ఎస్ జ్యూస్ ఉచితంగా అందజేశారు. ఎస్సై చిరంజీవి, పోలీసు సిబ్బంది, మంచాల జగన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 24 కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, తక్షణమే కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ఫోన్ ద్వారా కోరారు. ఎకరాకు 18 క్వింటాళ్లకు బదులుగా 25 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేయాలని, గల్ఫ్‌లో ఉన్న రైతుల కోసం థంబ్ పద్ధతిని రద్దు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. మక్కలకు చెన్ని పట్టాలనే నిబంధన చరిత్రలోనే మొదటిసారి పెట్టడం దారుణమని, వెంటనే ఆ నిబంధనను రద్దు చేయాలని కోరారు.

## గోవులను కాపాడుతున్న కార్యకర్తలపై కాల్పులు

### కాల్పులు జరిపిన గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 24 హైదరాబాద్ శివారు పోచారం మున్సిపల్ పరిధిలో గోవులను చట్టవిరుద్ధంగా తరలిస్తున్న ఇబ్రహీంను అడ్డుకున్న భజరంగ్ దళ్ కార్యకర్తలు సోనూ సింగ్, ప్రశాంత్ సింగ్ పై ఏంఐఎం గుండాలు కాల్పులు జరపడాన్ని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల బిజెపి సీనియర్ నాయకులు గుజ్జె గంగధర్ ఖండించారు. గోవులను కాపాడుతున్న కార్యకర్తలపై కాల్పులు జరపడం సమంజసం కాదని, ఇలాంటి చర్యలు పునరావృతం అయితే సహించబోమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులపై కాల్పులు జరిపిన ఏంఐఎం గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని గంగధర్ డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 24 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం డబ్బా గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో, అనారోగ్యంతో బాధపడుతున్న కరిపే సాయికుమార్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 36,500 రూపాయల విలువైన చెక్కును ఆయన స్వగ్రామానికి వెళ్లి లబ్ధిదారునికి అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు

యాదగిరిగుట్ట : రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం, యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి, మాసాయిపేట, సైదాపూర్, మల్లాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు వద్ద కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలు అండగా ఉంటుందని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ విధానమని అన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, మండల నాయకులు దుంబాల వెంకటరెడ్డి,

## గంజాయి పెంచి,అమ్మిన వ్యక్తులకు ఏడు సంవత్సరాల జైలు శిక్ష

ఇబ్రహింపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 24 ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి పెంపకం, సరఫరా, అమ్మకానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు కోర్టు 7 సంవత్సరాల జైలు శిక్ష ,చెరో 20 వేల రూపాయల జరిమానా విధించింది. ఈ కేసులో మొదటి నిందితుడు A-1: గిడ్డె వినోద్ s/o రమేష్, వయస్సు 25 సంవత్సరాలు, గోనెకపు వాడ, ఇబ్రహింపట్నం మండలానికి చెందినవాడు. రెండవ నిందితుడు A-2: జాధవ్ రంజిత్ s/o గంగారాం, వయస్సు 25 సంవత్సరాలు, ST-లంబాడా, నిర్మల్ జిల్లా, సారంగాపూర్ మండలం, సిర్పెల్లి గ్రామానికి చెందినవాడు.

ఈ ఇద్దరు వ్యక్తులు గంజాయిని అక్రమంగా పెంచి, సరఫరా చేసి, అమ్మకానికి ప్రయత్నించినట్లు నిర్ధారణ కావడంతో, జగిత్యాల జిల్లా మొదటి సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష చెరో 20 వేల రూపాయల జరిమానా విధించారు.

ఈ తీర్పు ద్వారా గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంపై చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో మరోసారి స్పష్టమైంది. ప్రజలు, ముఖ్యంగా యువత, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. చట్టాన్ని గౌరవించి సమాజాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి.

కేసు వివరాలు:

2021 అక్టోబర్ 25వ తేదీ ఉదయం 08:15 గంటల సమయంలో, వర్షకొండ గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారం అప్పటి ఇబ్రహింపట్నం ఎస్ఐ ఏం రాజప్రమీలకు అందింది. వెంటనే ఆమె, గెజిటెడ్ అధికారి అయిన అప్పటి తహసీల్దార్ కు సమాచారం ఇచ్చి, పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి హుటాహుటిన వెళ్లారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా నిలబడి ఉండగా, వారిని అదుపులోకి తీసుకొని, తహసీల్దార్ సమక్షంలో వారి వద్ద నుండి మొత్తం 2200 గ్రాముల గంజాయి, TS 06 EA 0977 నంబర్ ఉన్న స్విఫ్ట్ VDI కారు, రూ.5000 నగదు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులు గిడ్డె వినోద్ , జాధవ్ రంజిత్ గంజాయిని అక్రమంగా వ్యాపారం చేయడంలో నిమగ్నమయ్యారు. మొదటి నిందితుడు A-1 గిడ్డె వినోద్, తరచుగా A-2 జాధవ్ రంజిత్ నుండి గంజాయి కొనుగోలు చేసి, దాన్ని ఎక్కువ ధరకు,ఇబ్రహింపట్నం, మెట్పల్లి పరిసర ప్రాంతాలలో అమ్మేవాడు. అతనిపై ఇప్పటికే మూడు గంజాయి కేసులు ఇతర నేర కేసులు నమోదై ఉన్నాయి.ఇక A-2 జాధవ్ రంజిత్ విషయానికి వస్తే, అతడు గత కొన్ని సంవత్సరాలుగా తన వ్యవసాయ భూమిలో గంజాయి పండించి, దాన్ని ఇతరులకు అమ్ముతూ అక్రమంగా డబ్బు సంపాదించేవాడు. ఈ ఇద్దరు వ్యక్తులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో, గంజాయిని ఒక వ్యాపారంగా మార్చుకున్నారు.

వీరి చర్యలు చట్టవిరుద్ధమైనవే కాకుండా, సమాజానికి హానికరమైనవిగా పరిగణించబడతాయి. ఈ కేసు ద్వారా మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంపై చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో స్పష్టమవుతుంది. ఇటువంటి అక్రమ మార్గాలను ఎంచుకోవడం వల్ల చివరికి శిక్షలే ఎదురవుతాయి.

ఈ కేసులో సేకరించిన ఆధారాలు, నిందితుల ఒప్పుకోలు ఆధారంగా, జగిత్యాల జిల్లా మొదటి సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ ఇద్దరు నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు చెరో 20 వేల రూపాయల జరిమానా విధించారు.

ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ శ్రీను ఇబ్రహింపట్నం ఎస్ఐ శ్రీమతి ఏం. రాజప్రమీలా, , పి.పి. కే. మల్లికార్జున్, సి. ఎం. ఎస్. ఎస్సై. ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ టి. రంజిత్, సి. ఎం. ఎస్. కానిస్టేబుల్ రాజు లని, జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

హెచ్చరిక:

గంజాయి పండించడం, అమ్మకం, సరఫరా చేయడం చట్టవిరుద్ధం.

ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయి.

ప్రత్యేకంగా విద్యార్థులు ఇటువంటి దారుణమైన చర్యలకు దూరంగా ఉండాలి.

సమాజాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. ఎస్ ఐ ఇబ్రహీంపట్నం

## ఎస్సీ ఎస్టీ ఫ్యామిలీ కోర్టు ఏర్పాటు చేయాలని వినతి పత్రం.



వినతి పత్రం అందజేస్తున్న న్యాయవాదులు

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 24 జగిత్యాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారంహైకోర్టు జడ్జి, జిల్లా పోర్టుపోలియో జడ్జి రేణుకా యారాను కలిశారు. రాచకొండ శ్రీ రాములు, అందె మారుతి, సిరిపురం మహేందర్, తుమ్మనపల్లి రమేష్, కాసుగంటి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో జిల్లాలో ఫ్యామిలీ కోర్టు, ఎస్సీ ఎస్టీ కోర్టు, న్యాయవాదుల క్యాంటీన్ ఏర్పాటు చేయాలంటూ వారు వినతిపత్రం సమర్పించారు.


ఈ విజ్ఞప్తి ద్వారా న్యాయ వ్యవస్థలో మెరుగుదలలు ఆశిస్తున్నారు.

## కరీంనగర్‌లో కులపిచ్చితో మొలకెత్తిన బోర్డు.

### హిందువులకు మాత్రమే – నో ఎస్సీ,ఎస్టీ అంటూ టులెట్ బోర్డు

### పట్టణంలో మితిమీరిన కులహంకారుల పైత్యం

కరీంనగర్ : అమృత్ తెలంగాణ అక్టోబర్ 24 సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువలు చెబుతున్న ఈ రోజుల్లో కూడా కరీంనగర్‌లో కుల వివక్ష తలెత్తింది. స్థానిక వ్యాపార సముదాయంలోని ఒక షట్టర్ యజమాని "హిందువులకు మాత్రమే –నో ఎస్సీ, ఎస్టీ" అంటూ బోర్డు పెట్టడం తీవ్ర ఆందోళన రేపుతోంది. ఈ సంఘటనతో స్థానికులలో ఆగ్రహం వ్యక్తమవుతోంది.పట్టణంలో ఉన్న ఆ షాపు ముందు ఆ బోర్డు ఉంచడంతో పాదచారులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. కులవివక్ష నిషేధ చట్టాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తూ ఇలా బోర్డు పెట్టడంపై పౌర సమాజం, బహుజన సంఘాలు, విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆందోళన చేస్తున్నారు ఎస్సీ ఎస్టీ లు హిందువులు కారా? అని ప్రశ్నిస్తున్నారు, సోషియల్ మీడియాలో వైరల్గా మారినా వార్త! యజమాని పై దుమ్మెత్తి పోస్తున్న నెటిజన్లు,ఇంటి యజమానిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఉన్న




ఇలాంటి ఘటనలను సహించబోమని ప్రజలు చెబుతున్నారు. "రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అవమానపరచే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి" పోలీసులు వెంటనే స్పందించాలి అని సామాజిక కార్యకర్తలు పోలీసులను,ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు డిపాజిట్ రాదు : ప్రభుత్వ విప్

ఆలేరు :అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్ కూడా వచ్చే పరిస్థితిలో లేదని ప్రభుత్వ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్టలో నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ..పురాణాలలో కుంభకర్ణుడు ఆరు నెలలు తిని ఆరునెలలు నిద్రపోయినట్లు గా కేసీఆర్ రాజకీయం ఉందని హెద్దేవ చేశారు. కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కాలు బయట పెట్టకుండా, ఫామ్ హౌస్ లోచెట్టు కింద హాయిగా కుర్చీ వేసుకొని, జల్సాలు చేస్తూ ప్రజలను పట్టించుకోకుండా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రిటర్మెంట్ అయి ప్రతిపక్ష నాయకుని బాధ్యత వేరొకరు అప్పగించాలని డిమాండ్ చేశారు.మరో పక్క రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిత్యం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన బురద జల్లడం బురద జల్లడం తెలంగాణ ప్రజలు సహించారన్నారు.

కనీసం బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసు కు కూడా రాకుండా నాయకులనే ఫామ్ హౌస్ కు పిలిపించుకుంటు రాజకీయాలు నడపాలి అనుకుంటున్నా ఆయనకు పార్టీ మీద ఆ పార్టీ నాయకుల మీద ఉన్న గౌరవం ఏమిటో తెలంగాణ ప్రజలు చూస్తున్నారన్నారు. అధికారం ఉన్నప్పుడు ఫామ్ హౌస్, పోయాక కూడా ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారన్నారు. రోజుకు 18 గంటలు పనిచేసే మా ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదు%జూ%జూబ్లీహిల్స్ లో



బీఆర్ఎస్ ఘనవిజయం ఖాయమని కేసీఆర్ అంటున్నాడు.. ఎందుకు గెలిపించాలో చెప్పలేని పరిస్థితిలో ఆ పార్టీ ఉందన్నారు.

ముందు అసలు మీకు డిపాజిట్ వస్తుందో రాదో చూసుకోఅన్నారు%జూ%బీఆర్ఎస్ ను గెలిపించడానికి కేసీఆర్ ఒక్క కారణం చెప్పాలన్నారు. తెలంగాణను నాశనం చేశావనే ఓడించి నిన్ను ఫామ్ హౌస్ లో కూర్చోబెట్టారన్నారు..ఇంకా ఏ మోహం పెట్టుకుని జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ రౌడీ షీటర్ కు టికెట్ ఇచ్చిందని కేసీఆర్ అనటం బాధాకరమన్నారు%జూ%ఒక బీసీ యాదవ బిడ్డను రౌడీషీటర్ అని కేసీఆర్ అవమానించాడు..బీసీలను రౌడీలుగా చూపించడానికి కేసీఆర్, కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు బీసీలు అంటే అంత చులకనగా కేసీఆర్ కు కనిపిస్తున్నారా.. అంటూ ప్రశ్నించారు.

బడుగు బలహీన వర్గాలను కించే పర్చేలా మాట్లాడుతున్న కేసీఆర్, కేటీఆర్ కు తగిన బుద్ధి చెప్పాలి అన్నారు..నవీన్ యాదవ్ పైన రౌడీ షీట్ ఉందా..? ఎన్ని కేసులు ఉన్నాయో కేసీఆర్ చూపించాలన్నారు అయ్య కేసీఆర్ ఏమో కాంగ్రెస్ అభ్యర్థి రౌడీ షీటర్ అంటాడు..కొడుకేమో సల్మాన్ ఖాన్ అనే రౌడీ షీటర్ కు కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటడు తండ్రి కొడుకుల మాటల గారడి ప్రజలు ఎప్పుడు నమ్మరు అన్నారు.

సల్మాన్ ఖాన్ పై 32 కేసులు ఉన్నాయి.. కేటీఆర్ .. ఎలా పార్టీలో ప్రజలకు చెప్పాలని అన్నారు.కేటీఆర్, కేసీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతుంటే బీఆర్ఎస్ లోని బీసీ నాయకులు ఎందుకు నోరు తెరవడం లేదు అంటూ ప్రశ్నించారు. శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మధుసుదనాచారి లాంటివారు నోరు మెదపడం లేదు..? కల్వకుంట్ల కుటుంబం అహంకారాన్ని, బీసీ వ్యతిరేక చర్యలను బడుగులు బలహీన వర్గాలు గుర్తుపెట్టుకుని జూబ్లీహిల్స్ ఎన్నికల్లోబుద్ధి చెప్పాలన్నారు.

## కళావేదిక మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గజం ఉమాసత్య



రామన్నపేట : అమృత్ తెలంగాణ: అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన కవయిత్రి గజం ఉమా సత్య ను నియమిస్తూ ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గజం ఉమాసత్య అనేక కవిత రచనలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించడంతోపాటు "మనోచైతన్యం" అనే పుస్తకాన్ని రచించారు.

ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. శ్రీశ్రీ కళావేదిక తెలుగు భాష, సంస్కృతి, వైభవము, తెలుగు సాహిత్యం, తెలుగు కలల అభివృద్ధిపై కృషి చేస్తుందన్నారు.

36 ప్రపంచ రికార్డులను ఈ సంస్థ సాధించిందని, నిరంతరం సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోని అతి పెద్ద సాహితీ సంస్థగా ఎదిగిందన్నారు. 15వేల మంది సభ్యులతో 9 దేశాలలో విస్తరించి ఉందని ఆమె తెలిపారు. ఇలాంటి సాహితీ సంస్థకు రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నన్ను నియమించడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాష సంస్కృతి, సాహితీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె సందర్భంగా తెలిపారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపికైన సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

# 5k రన్ విజయవంతం.

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, పోలీసు సిబ్బంది అధికారులు.
1500 మందితో ఐదు కిలోమీటర్ల పరుగు పూర్తి
అమరవీరుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని పిలుపు.
ఒకప్పటి పోలీసు ప్రాణ త్యాగాల ఫలితమే ప్రస్తుత ప్రశాంత జిల్లాకు కారణం.
పట్టణ ప్రధాన కూడళ్ల గుండా కొనసాగిన పరుగు.
పరుగులో పాల్గొని, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్








అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించే ప్రజాహిత కార్యక్రమాలలో భాగంగా పోలీస్ అమరవీరుల స్మారకార్థం ఈరోజు ఉదయం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి ఐదు కిలోమీటర్ల పరుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ 5K రన్ పరుగులు జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత దాదాపు 1500 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 5K రన్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ పరుగు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన కూడళ్ల లైనా కలెక్టర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌక్, వినాయక చౌక్, నేతాజీ చౌక్, అంబేద్కర్ చౌక్ గుండా కొనసాగి తిరిగి అదే మార్గంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు పూర్తయింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత ప్రశాంత జిల్లాకు కారణం ఒకప్పటి పోలీసు ప్రాణ త్యాగాల ఫలితమే అని, వారి జ్ఞాపకార్థం, వారి త్యాగాలను స్మరిస్తూ వారం రోజుల పాటు నిర్వహించే అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పలు ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ఈరోజు ఉదయం 5K రన్ ను ప్రారంభించినట్లు, ఇందులో ఉత్సాహంగా పాల్గొనడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోలీసు వ్యవస్థ సంఘవిద్రోహశక్తులతో నిరంతరం పోరాడి అభివృద్ధికి కారణముకున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం మారుమూల ఆదివాసి గ్రామాలను సైతం నిర్భయంగా ప్రజలు సందర్శించే అవకాశాలు ఉన్నాయని దానికి కారణం ఒకప్పుడు పోలీసులు చేసిన కృషి ఫలితమే అని గుర్తు చేశారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు గ్రామ గ్రామాన అభివృద్ధి బాటలో, పయనం కావడానికి నిదర్శనం అని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్క పోలీసు పండుగలను త్యాగం చేసి ప్రజారక్షణకై విధులు నిర్వర్తిస్తుంటారని తెలియజేశారు. ప్రజలను మోసం చేస్తున్న దొంగలను పట్టుకోవడానికి కేడీలను పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తూ ప్రాణాలను సైతం విడిచిన ఘటనలను గుర్తు చేశారు. త్వరలో జిల్లాలో హాఫ్ మారథాన్ ఏర్పాటు చేయనున్నట్లు దీనికి ప్రతి ఒక్క యువత సంసిద్ధమై హాఫ్ మారతాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా ఐదు కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి సిబ్బందికి యువతకు ఆదర్శంగా నిలిచారు.

# కర్నూలు బస్సు ప్రమాద బాధితులకు అవసరమైన సహాయక చర్యలు: కలెక్టర్



జోగులాంబ గద్వాల : అమృత్ తెలంగాణ: కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో మృతిచెందిన, క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టినట్లు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి ప్రమాద ఘటన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాదు నుంచి బెంగళూరు బయలుదేరిన కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మొత్తం 41 మంది ప్రయాణికులతో పాటు డ్రైవర్, క్లీనర్ ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు.

వైద్య సిబ్బంది బస్సులోని మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. క్షతగాత్రులు కర్నూలు ప్రభుత్వాసుపత్రి తో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రిలోనూ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నివేదికను బట్టి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందన్నారు. బస్సులో తెలంగాణ నుంచి 13 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 12 మంది, ఇతర రాష్ట్రాల నుంచి మిగతావారు ప్రయాణిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం మేరకు తెలిసిందన్నారు. కర్నూలు జిల్లా యంత్రాంగానికి జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్, అధికార యంత్రాంగం పూర్తి సహాయ, సహకారాలు అందించడమే కాక బాధిత కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించేందుకు గద్వాలలోని కలెక్టరేట్, పోలీసు కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచామన్నారు.


జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్: 9502271122

జోగులాంబ గద్వాల జిల్లా హెల్ప్ డెస్క్ నంబర్స్: 9100901599, 9100901598

జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెంబర్: 8712661828

కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కంట్రోల్ రూమ్ నెంబర్: 9100901604.


# హీరోయిన్ చెల్లి.. మళ్ళీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

# హర్రర్ కనకరాజు కోసం జాంబీ ఐటెం...!

కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న హర్రర్ కామెడీ మూవీ 'కొరియన్ కనకరాజు'. ఈ సినిమాను ఇటీవల ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం సినిమా షూటింగ్ ప్రారంభంకు సంబంధించిన వీడియోను విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్ బజ్ కలిగేలా మేకర్స్ చేశారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్‌తో పాటు కీలక పాత్రలో కమెడియన్ సత్య కనిపించబోతున్నాడు. అనౌన్స్మెంట్ వీడియలో ఆయన కామెడీ నవ్వు తెప్పించింది. ఈ మధ్య కాలంలో సత్య నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కుతోంది. అతడి కామెడీకి మంచి మార్కులు దక్కుతున్నాయి. అందుకే ఈ సినిమాలో ఆయన కామెడీ ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి. కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా కనిపించబోతుంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు దక్ష నాగర్కర్. ఆ మధ్య తేజ సజ్జా, ప్రశాంత్ వర్మల కాంబోలో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన దక్ష ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్నా చితకా పాత్రల్లో కనిపిస్తూ వస్తుంది. ఆ మధ్య నాగార్జున, నాగ చైతన్య



సినిమా బంగార్రాజులో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆయన మాటను ఇప్పటికీ ఫాలో అవుతున్నా గత ఏడాది లవ్ మి, స్వాగ్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు తాజాగా కొరియన్ కనకరాజు సినిమాలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా కాకుండా ఒక ఐటెం సాంగ్‌లో ఈమె కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌లో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఐటెం సాంగ్స్ చేసిన హీరోయిన్స్‌కి మంచి గుర్తింపు లభిస్తుంది. కనుక దక్ష నాగర్కర్‌కి కచ్చితంగా మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేర్లపాక గాంధీ మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలను చేస్తాడనే టాక్ ఉంది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్‌స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.






నభానటేష్ హాట్ ఇన్ పింక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com